

సోమశిలలో 24.69 టీఎంసీలు

చేజర్ల(సోమశిల): సోమశిల జలాశయంలో శనివారానికి 24.699 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి 1266 క్యూసెక్కుల ప్రవాహం వచ్చి చేరుతోంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	రూ.61,300
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5,505
3 శాతం జీఎస్టీతో	రూ.5,670
నవర (8 గ్రా)	రూ.45,360

వాతావరణం

గరిష్టం/కనిష్టం 34.1 /28.5

వాతావరణంలో తేమ 63 శాతంగా ఉంది. జిల్లావ్యాప్తంగా ఆదివారం ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

రైస్‌మిల్లుపై అధికారుల దాడులు

• 400 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

కొండాపురం: మండలంలోని సాయిపేట అరుంధతీయవాడలో గల లక్ష్మీనరసింహ రైస్‌మిల్లుపై పౌరసరఫరాల శాఖ అధికారులు దాడులను శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో చేపట్టారు. మిల్లు లోపల సుమారు 400 బస్తాల వరకు అక్రమంగా ఉంచిన రేషన్ బియ్యాన్ని గుర్తించారు. రైస్‌మిల్లులో రేషన్ బియ్యం అక్రమంగా ఉందంటూ డీఎస్‌ఓ వెంకటేశ్వర్లుకు కొందరు ఫిర్యాదు చేయడంతో దాడులను అధికారులు చేపట్టారు. మిల్లు యజమాని రామారావుపై 6ఏతో పాటు క్రిమినల్ కేసును నమోదు చేశారు. అనంతరం మిల్లును సీజ్ చేసి, బియ్యాన్ని వింజమూరు ప్రభుత్వ గోడౌన్‌కు తరలించారు. అక్రమంగా రేషన్ బియ్యం ఉందనే సమాచారం అందితే తమకు తెలియజేయాలని డీఎస్‌ఓ కోరారు. సివిల్ సప్లయ్స్ ఏఎస్‌ఓ అంకయ్య, కందుకూరు సివిల్ సప్లయ్స్ డీటీ జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

26న మంత్రి అంబటి సమీక్ష

నెల్లూరు(దర్గామిట్ట): కావలి, ఆత్మకూరు నియోజకవర్గాల సమీక్ష సమావేశాలను నగరంలోని జెడ్పీ సమావేశ మందిరంలో ఈ నెల 26న నిర్వహించనున్నామని కలెక్టర్ హరినారాయణన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి అంబటి రాంబాబు అధ్యక్షతన, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఆయా ఎమ్మెల్యేల సమక్షంలో నిర్వహించనున్న సమీక్ష సమావేశాలకు అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు. ఉదయం 10 గంటలకు ఆత్మకూరు నియోజకవర్గం.. మధ్యాహ్నం మూడుకు కావలి నియోజకవర్గ సమావేశాలను నిర్వహించనున్నామని పేర్కొన్నారు.

ఇన్‌స్పెక్టర్, మరో ఇద్దరి సస్పెన్షన్

• ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లు, ఇద్దరు హోమ్‌గార్డులు వీఆర్‌కు

నెల్లూరు(క్రైమ్): అసోం వ్యక్తి మృతి కేసులో పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. వెంకటాచలం ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఏఎస్సై, కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లు, ఇద్దరు హోమ్‌గార్డులను వీఆర్‌కు బదిలీ చేస్తూ గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు ఉత్తర్వులను శనివారం జారీ చేశారు. ఇమానియేల్ మృతిపై గుంటూరు రేంజ్ ఐజీ, ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. పోలీసుల నిర్లక్ష్యంతోనే ఇమానియేల్ మృతి చెందాడని తేలడంతో వారిపై కేసు నమోదు చేయాలని వేదాయపాళెం పోలీసులను ఆదేశించారు. వెంకటాచలం ఇన్‌స్పెక్టర్ గంగాధర్, ఏఎస్సై శ్రీనాథ్, కానిస్టేబుల్ లక్ష్మీకాంత్‌ను సస్పెండ్ చేశారు. ఎస్సై అయ్యప్ప, కానిస్టేబుళ్లు నాగేంద్ర, మదన్‌కుమార్, హోమ్‌గార్డులు మధు, మధుసూదన్‌రావును వీఆర్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

దళిత రైతుకు అండగా..

• ప్రకృతి సేద్యానికి ప్రోత్సాహం
• జిల్లాలో 1102 మంది గుర్తింపు
• ఉచితంగా కిట్ల సరఫరా
• ప్రతి కిట్‌లో మెటీరియల్, 23 రకాల విత్తనాలు

నెల్లూరు (వేదాయపాళెం): ప్రకృతి వ్యవసాయంలో రాణించేలా దళిత రైతులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఈ విషయంలో వారికి అండగా నిలిచేందుకు అన్ని చర్యలు చేపడుతోంది. ప్రధాన మంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన (పీఎంఏజేఏవై) ద్వారా రెండు విడతల్లో జిల్లాలో రైతులను అధికారులు గుర్తించారు. తొలి విడతలో 771 మంది.. రెండో విడతలో 331 మంది ఎస్సీ రైతులను అధికారులు గుర్తించారు. పథకంలో భాగంగా రూ.పది వేల విలువజేసే మెటీరియల్, 23 రకాల విత్తనాలను పంపిణీ చేయనున్నారు. ఇందులో భాగంగా జిల్లాలో రూ.1.10 కోట్ల విలువజేసే ప్రకృతి వ్యవసాయ కిట్లను అందజేయనున్నారు.

ఇవీ లాభాలు..

ప్రకృతి వ్యవసాయంలో అనేక లాభాలున్నాయి. రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులను వినియోగించకుండా గో ఆధారిత ఎరువులు, వేప సంబంధిత ఉత్పత్తులు, కషాయాలతో నాణ్యమైన పంటలను పండించొచ్చు. పెట్టుబడి ఖర్చు తక్కువగా ఉండటంతో రైతులకు నికర ఆదాయం లభిస్తుంది. వాతావరణ కాలుష్యం తగ్గడంతో పాటు రసాయన అవశేషాల్లేని ఆహార పంటలను ఉత్పత్తి చేయొచ్చు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండటంతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తోంది.

ఉచితంగా ఏమిస్తారంటే..

ప్రకృతి వ్యవసాయం చేసేందుకు వీలుగా ప్రభుత్వం గుర్తించిన దళిత రైతులకు రూ.10 వేల విలువజేసే 8 ఫారమున్ ట్రోల్స్, స్టిక్కింగ్ ప్లాంట్స్ 30, టార్పాలిన్, 200 లీటర్ల డ్రమ్ము ఒకటి, వంద లీటర్ల డ్రమ్ములను రెండు అందజేయనున్నారు. కిచెన్ గార్డెన్, సీడ్ టు సీడ్, ప్రీ మాన్‌సూన్ డ్రై సోయింగ్‌కు సంబంధించి 23 రకాల విత్తనాలను అందిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా జొన్న, మొక్కజొన్న, జీలుగ, పిల్లి పిసర, జనుము, కొర్రలు, రాగులు, సజ్జలు, వేరుశనగ, మినుములు, పెసలు, కందులు, ఉలవలు, తదితర పంటలతో పాటు కిచెన్ గార్డెన్‌లో భాగంగా పలు రకాల ఆకుకూరలు, కూరగాయలకు సంబంధించిన విత్తనాలను అందజేయనున్నారు.



ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో కిట్లను సిద్ధం చేస్తున్న ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది

త్వరలో కిట్ల పంపిణీ

కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు వీలుగా గుర్తించిన దళిత రైతులకు కిట్లను త్వరలో అందించేందుకు ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన వివిధ రకాల విత్తనాలను స్థానిక ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో కిట్లలో ప్యాకింగ్ చేసే పనుల్లో నిమగ్నమయ్యారు.



జిల్లాలో గుర్తించిన రైతులు 1102	కిట్ల విలువ: ఒక్కొక్కటి రూ.10 వేలు
వెచ్చించనున్న మొత్తం: రూ.1,10,20,000	

ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులు

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా దళిత రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రూ.పది వేల విలువజేసే మెటీరియల్, వివిధ రకాల విత్తనాలను ప్రభుత్వం అందిస్తోంది. వీటితో పొలంలో ఆరోగ్యకరమైన పంటలను పండించుకునే అవకాశం ఉంది. ప్రభుత్వం సరఫరా చేసే కిట్లను రైతులకు త్వరలో అందించనున్నాం.

– రమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ

శాస్త్రోక్తంగా మహాయజ్ఞం

బుచ్చిరెడ్డిపాళెం: మండలంలోని జొన్నవాడలో వెలసిన మల్లికార్జునస్వామి సమేత కామాక్షితాయి ఆలయంలో కోటి కుంకుమార్చన మహాయజ్ఞాన్ని శాస్త్రోక్తంగా శనివారం నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీటీడీ న్యూఢిల్లీ అడ్వైజరీ బోర్డు కమిటీ చైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు హాజరయ్యారు. యమునా పూజ తీర్థ సంగ్రహణం, లక్ష్మీగణపతి పూజ, పుణ్యాహవచనం, కలశస్థాపన, దీక్షారాధన, నందీశ్వర పూజ, పుణ్యాహవాచక పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, శ్రీచక్ర మహానవావరణ పూజలను నిర్వహించారు. అనంతరం దాదాపు 100 మంది రుత్విక్కులతో కోటి కుంకుమార్చన మహాయజ్ఞాన్ని జరిపారు. మంగళహారతి, మంత్ర పుష్పాన్ని మధ్యాహ్నం, గంగ కామాక్షితాయి సమేత మల్లికార్జునస్వామికి కల్యాణోత్సవాన్ని రాత్రి నిర్వహించారు. ఉభయకర్తలుగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు, చెన్నూరు నరేష్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి దంపతులు వ్యవహరించారు. ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు, వెంకటేశ్వర్లు, పాలకమండలి సభ్యులు నందకుమార్, రఘురామయ్య, శివకుమార్, పద్మమ్మ, సుప్రజ, కామేశ్వరి, విమలమ్మ, శశిశేఖర్‌శర్మ పాల్గొన్నారు.



పూజా కార్యక్రమాల్లో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు

నమ్మించి.. ఆపై ఉడాయించి

• రూ.మూడు కోట్లతో మోసగాడి పరార్
• అధిక వడ్డీల ఆశతో నట్టేట మునిగిన బాధితులు



ఆత్మకూరు రూరల్: వ్యాపారినంటూ నమ్మించి స్థానికుల నుంచి రూ.మూడు కోట్లను కాజేసి వ్యక్తి పరారైన ఘటన ఆత్మకూరు పరిధిలోని నెల్లూరుపాళెంలో శనివారం వెలుగులోకి వచ్చింది. వివరాలు.. వైఎస్సార్ జిల్లా బద్వేల్‌కు చెందిన ఓ వ్యక్తి తన పేరు భాస్కర్‌రెడ్డి అంటూ నెల్లూరుపాళెం వద్ద మక్కెన రోశయ్య ఇంట్లో మూడు నెలల క్రితం అద్దెకు చేరారు. ఆత్మకూరు సమీపంలోని నాగులపాడు రోడ్డులో గోడౌన్ లాంటి ఇంటిని అద్దెకు తీసుకొని లారీల్లో చక్కెర బస్తాల ఎగుమతి, దిగుమతి చేస్తూ హడావుడి చేశారు. నెల్లూరుపాళెంలోని పాత ఆర్టీఏ కార్యాలయ సమీపంలో మరో ఇంటిని అద్దెకు తీసుకొని గెస్ట్‌హౌస్‌గా వినియోగించసాగారు. తాను చక్కెరతో పాటు వర్జీనియా పొగాకుతో ఐటీసీ తయారు చేసిన సిగరెట్ల హోల్‌సేల్ వ్యాపారం చేస్తున్నానని చుట్టుపక్కల వారిని నమ్మించారు. తన వ్యాపారానికి కోట్లు అవసరమని.. పెట్టుబడి పెడితే రూ.లక్షకు రోజుకు రూ.1500 వడ్డీని ఏరోజుకా రోజు చెల్లిస్తానని చెప్పారు. దీనికి ఆశపడిన రోశయ్య రూ.కోటిన్నరను ఆయనకు ముట్టజెప్పారు. చెప్పిన విధంగా రూ.2.25 లక్షల చొప్పున అధిక వడ్డీని క్రమం తప్పకుండా అందించసాగారు. విషయం తెలుసుకున్న నెల్లూరుపాళెం సెంటర్‌లోని వ్యాపారులు పెట్టుబడులు పెట్టేందుకు ఎగబడ్డారు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రూ.30 లక్షలను సమర్పించారు. అనంతరం భాస్కర్‌రెడ్డి పత్తా లేకపోవడంతో కంగారుపడిన బాధితులు ఆయన గురించి ఆరాతీశారు. ఇదే తరహాలో బుచ్చిరెడ్డిపాళెంలోనూ పలువుర్ని నమ్మించి నగదుతో పరారయ్యాడని తెలుసుకొని లబోదిబోమంటూ ఆత్మకూరు పోలీసులను ఆశ్రయించారు. అతని ఫోన్ లొకేషన్‌ను పరిశీలించి బద్వేల్‌లో ఉన్నారని గుర్తించి పోలీసుల ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. సుమారు రూ.మూడు కోట్ల మేర కాజేసి ఉడాయించారని బాధితులు రోశయ్య, చెరుకూరి కామాక్షయ్య సన్నిబోయిన ప్రభాకర్, ఈదల సురేష్, ప్రసాద్, ఖాజారహంతుల్లా, మాదాల విష్ణు, బొబ్బల రాజా, ముక్కాల శ్రీనివాసులు, పుచ్చకట్ల రమణయ్య, మాదాల కృష్ణయ్య, తదితరులు తెలిపారు. ఫిర్యాదు మేరకు డీఎస్పీ కోటిరెడ్డి, ఎస్సైలు ముత్యాలరావు, రాజేష్ దర్యాప్తు చేపట్టారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): రాష్ట్ర సబ్ జూనియర్స్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌ను జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించనున్నారు. ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఉదయం పది గంటలకు నిర్వహించనున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి హాజరుకానున్నారు. కాగా ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శనివారం నిర్వహించిన క్వాలిఫయింగ్ మ్యాచ్‌లో రాష్ట్రంలోని 250 జట్లు తలపడ్డాయని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ తెలిపారు.



క్వాలిఫయింగ్ మ్యాచ్‌లో తలపడుతున్న క్రీడాకారులు

సెమినార్లతో న్యాయవాదులకు ఎంతో ఉపయోగం



మాట్లాడుతున్న జస్టిస్ శేషసాయి

• ఏపీ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శేషసాయి

నెల్లూరు (లీగల్): న్యాయవాదులకు సెమినార్‌ను నిర్వహించడం హర్షణీయమని ఏపీ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏవీ శేషసాయి పేర్కొన్నారు. నగరంలోని టౌన్‌హాల్లో న్యాయవాదుల సెమినార్‌ను శనివారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఇలాంటి సెమినార్లు, వర్క్‌షాప్‌ల నిర్వహణతో యువ న్యాయవాదులకు న్యాయపరమైన అంశాలపై పట్టు ఏర్పడి వృత్తిపరంగా ఉన్నత స్థానానికి చేరుకుంటారని చెప్పారు. అనంతరం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్ మాట్లాడారు. సెమినార్లతో యువ న్యాయవాదులకు వృత్తిపరంగా ఎంతో ప్రోత్సాహం లభిస్తుందన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు రామిరెడ్డి మాట్లాడుతూ.. న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం బిల్లు ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదం పొందేలా చర్యలు చేపట్టనున్నామని చెప్పారు. సివిల్, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, పోక్సో చట్టాలపై న్యాయమూర్తులు శేషసాయి, మానవేంద్రనాథ్‌రాయ్ వివరించారు. న్యాయవాదులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని, ఏపీ బార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు వేనాటి చంద్రశేఖర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌లు ఆల్ క్లియర్

• జిల్లాలో అన్నింటికీ పర్యావరణ అనుమతులు
• నాడు – నేడు, జగనన్న లే అవుట్లకు తగినంత అందుబాటులో
• రోజూ మూడు వేల టన్నుల సరఫరా
• వర్షాకాలంలోనూ ఇబ్బందుల్లేకుండా ఐదు డిపోల ఏర్పాటు



ఇసుక తరలింపు

ఫ్యాక్ట్ చెక్

నెల్లూరు(సెంట్రల్): జిల్లాలోని ఇసుక రీచ్‌లకు పర్యావరణ అనుమతుల్లేవంటూ చేస్తున్న అసత్య ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదు. రాష్ట్రంలో ఇసుక రీచ్‌లను నిలిపేయాలంటూ కేంద్ర పర్యావరణ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారని ఈనాడు పత్రిక అసత్యాలను ప్రచురిస్తోంది. వాస్తవానికి ఒక జిల్లాలో మాత్రమే ఈ సమస్య ఉందని, పరిశీలించాలని అధికారులు సూచించారని సమాచారం. అయితే ఈ అంశాన్ని జిల్లాలోని రీచ్‌లకూ ఆపాదించి వార్తను ప్రచురించారని అధికారులే చెప్తున్నారు. జిల్లాలో ఎలాంటి ఆటంకం లేకుండా ఇసుకను సరఫరా చేస్తున్నారు.

వర్షాకాలంలోనూ ఇక్కట్లు తలెత్తకుండా..

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాడు – నేడు, జగనన్న లే అవుట్లకు ఇసుక సమృద్ధిగా అందుబాటులో ఉంది. వర్షాకాలంలోనూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేకంగా డిపోలను ఏర్పాటు చేశారు. కడనూతల, నరసింహపురం, వెంకటాచలం, మర్రిపాడు, నెల్లూరుపాళెం, సంగం వద్ద వీటిని నెలకొల్పారు. ప్రభుత్వం చేపట్టిన పనులకు అవసరమైన ఇసుకను మైనింగ్ అధికారులు ఉచితంగా సరఫరా చేస్తున్నారు. రోజుకు మూడు వేల టన్నుల చొప్పున నెలకు 90 వేల టన్నుల వరకు సరఫరా చేస్తున్నారు. ఇసుక ఎంత కావాలన్నా సరఫరా చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు.

అందుబాటులో ఇసుక



జిల్లాలో ఇసుక సరఫరాలో ఎలాంటి సమస్యల్లేవు. ప్రభుత్వం చేపట్టిన పనులకు గానూ ఆయా శాఖ అధికారులు సూచించిన విధంగా ఇసుకను ఎప్పటికప్పుడు సరఫరా చేస్తున్నాం.

– శ్రీనివాసకుమార్, జిల్లా మైనింగ్ అధికారి

ఇబ్బందుల్లేవు

వర్షాకాలంలోనూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇసుకను తరలించే అవకాశం ఉంది. ఐదు డిపోల్లో తగినంత ఇసుకను అందుబాటులో ఉంచాం. అసత్యాలను కొందరు ప్రచారం చేస్తున్నారు.

– భరత్‌కుమార్‌రెడ్డి, కాంట్రాక్టర్

వాస్తవాలు మాట్లాడితే ఉలుకెందుకు..?



మాట్లాడుతున్న ప్రసన్నకుమార్‌రెడ్డి

- సీఎం మాటల్లో అబద్ధముంటే చెప్పండి
- ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

కొడవలూరు: వెంకటగిరిలో నిర్వహించిన సభలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వాస్తవాలు మాట్లాడితే ఎందుకు ఉలికిపడుతున్నారంటూ పవన్, లోకేశ్, బాబు, బాలకృష్ణను కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రశ్నించారు. మండలంలోని పాతవంగల్లులో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్ కల్యాణ్ మూడు పెళ్లిళ్లు చేసుకోవడం.. లోకేశ్ మద్యం తాగుతూ మహిళలతో స్విమ్మింగ్ పూల్లో కులకడం వాస్తవం కాదానని ప్రశ్నించారు. చేసిన తప్పులను వేలెత్తి చూపితే తమ నేతను విమర్శించడమేమిటని మండిపడ్డారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మచ్చలేని మారాజు అని చెప్పారు. చంద్రబాబు ఎక్కడెక్కడ తిరిగారో, ఏయే చేష్టలు చేశారో తన వద్ద సమాచారం ఉందని, అవసరమైతే ఈ విషయాలను కూడా బయట పెట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు. పవన్ కల్యాణ్ అభిమానులు ఏదేదో మాట్లాడుతున్నారని.. వీటికి విలువలేదన్నారు. డీసీఎమ్మెస్ చైర్మన్ చలపతిరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ వెంకటశేషయ్య, ఎంపీపీ జ్యోతి, సర్పంచ్ లక్ష్మీబాయి, ఎంపీటీసీ ప్రసాద్, నేతలు యుగంధర్‌సింగ్, మనోహర్ బాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ వద్ద వ్యక్తి ఆత్మహత్యాయత్నం

వరికుంటపాడు: ఓ కేసులో నిందితుడైన ఇట్లా రవి వరికుంటపాడు పోలీస్‌స్టేషన్ వద్ద పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి శనివారం పాల్పడ్డారు. వివరాలు.. కనియంపాడు చెరువులో బొగ్గు కాల్చేందుకు సిద్ధంగా ఉంచిన చిల్ల కర్రను రవితో పాటు మరో నలుగురు ట్రాక్టర్ ద్వారా ఈ నెల 19న తరలించసాగారు. కాపలా ఉన్న వ్యక్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఘటనపై యజమాని వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ తరుణంలో నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. నిందితుడు రవిపై వివిధ స్టేషన్లలో పలు కేసులే కాకుండా రౌడీషీట్ నమోదై ఉండటంతో ఎస్సై విజయ్ శ్రీనివాస్ మందలించారు. పోలీసులను బెదిరించే క్రమంలో పురుగు మందు తాగి స్టేషన్ బయట ఉన్న సిమెంట్ దిమ్మెపై వాలిపోయారు. గమనించిన హెడ్ కానిస్టేబుల్ నారాయణ ఎస్సైకు సమాచారమిచ్చి పామూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం నెల్లూరులోని రామచంద్రారెడ్డి వైద్యశాలలో చేర్పించారు. ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఉదయగిరి సీఐ గిరిబాబు చేరుకొని ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. అనంతరం నెల్లూరులో చికిత్స పొందుతున్న బాధితుడి నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఆత్మహత్యాయత్నానికి ముందు బాధితుడు తీసుకున్న సెల్ఫీ వీడియో సోషల్ మీడియాలో వైరలవుతోంది. కాగా నగదు కోసం ఎస్సై వేధించడంతోనే రవి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని బంధువులు ఆరోపిస్తుండగా.. తమను బెదిరించేందుకే ఇలా వ్యవహరించారని పోలీసులు చెప్పారు. చిల్లకర్ర దొంగతనానికి సంబంధించిన ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్‌ను శనివారం నమోదు చేశారు. ఘటనపై కావలి డీఎస్పీ వెంకటరమణ సాక్షితో మాట్లాడారు. 19వ తేదీ తర్వాత పోలీస్‌స్టేషన్‌కు ఎస్సై పిలవలేదని చెప్పారు. నగదు డిమాండ్ చేయడం అవాస్తవమని, కేసు నుంచి తప్పించుకునేందుకే ఈ పన్నాగం పన్నారని తెలిపారు.

నకిలీ పోలీస్, రిపోర్టర్‌పై కేసు

కలిగిరి: లారీలను నిలిపి నగదును వసూలు చేస్తున్న నకిలీ పోలీస్, నకిలీ విలేకరిపై కలిగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల మేరకు.. విజయ్ అనే యువకుడు పోలీస్‌గా, ప్రతాప్ అనే వ్యక్తి రిపోర్టర్‌నంటూ లారీలను నిలిపి నగదు వసూళ్లకు పాల్పడసాగారు. చీమకుర్తికి చెందిన టిప్పర్ డ్రైవర్ శ్రీనివాసరావును బెదిరించి రూ.13 వేలను వసూలు చేశారు. గమనించిన కొందరు వారి అసలు బండారాన్ని బయటపెట్టారు. దీంతో డ్రైవర్ కలిగిరి చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వీరిని పోలీసులు అదుపులోకి తీసుకొని రూ.13 వేలను స్వాధీనం చేసుకున్నారు. విచారణ జరుపుతున్నామని ఎస్సై సూర్యప్రకాష్‌రెడ్డి తెలిపారు.

కందుకూరు పురపాలక సంఘం

ఆర్. ఓ.సి నెం. 177/2023/ఇ1 Dt. 22.07.2023

టెండర్ నోటీసు

కందుకూరు పురపాలకసంఘం పరిధిలో అమృత్ 2.0 పథకము క్రింద స్టేట్ వాటర్ యాక్షన్ ప్లాన్ (SWAP) ట్రెంచ్ -2 లో భాగముగా ఈ దిగువ తెలిపిన పనికి సంబంధించి సంబంధిత కన్సల్టెన్సీ ఏజన్సీల నుండి సీల్డ్ టెండర్ తేది. 07.08.2023 సాయంత్రం 4.00లోగ పురపాలకసంఘ కార్యాలయము నందు సమర్పించవలసినదిగా కోరడమైనది.

వ. నెం	పని వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1	కందుకూరు పురపాలకసంఘం పరిధిలో మంచినీటి సరఫరా అభివృద్ధికి మరియు హౌసింగ్ కాలనీల నందు నీటి సరఫరా సదుపాయాలు ఏర్పాటు చేయుటకు మొత్తము ప్రాజెక్ట్ వ్యయము రూ. 29.74కోట్లు అను పనికి అవసరమగు DPR (Estimates, Designs & Drawings) ను తయారు చేసి ఇంజనీర్ - ఇన్ - చీఫ్, పబ్లిక్ హెల్త్ వారిచే ఆమోదము పొందిన DPR (Detailed Project Report) ను నిర్ణయించిన గడువు లోగా దాఖలు చేయుట.	రూ.5000/-

కావున పై తెలిపిన పనికి సంబంధించి పూర్తి వివరముల కొరకు ఆఫీస్ పని వేళల యందు M.A.E/Dy.E.E/M.C గార్లను సంప్రదించగలరు.

కమీషనర్, కందుకూరు పురపాలకసంఘము

అధిక వడ్డీలు వస్తాయనే ఆశతోనే..

- మహిళా వ్యాపారికి రూ.కోట్లు ముట్టజెప్పిన వైనం
- పోలీసుల విచారణలో వెలుగులోకి

నెల్లూరు(క్రైమ్): మహిళా ఎస్సై బారి నుంచి రక్షణ కల్పించాలంటూ ఓ మహిళా వడ్డీ వ్యాపారి ఎస్పీని ఆశ్రయించిన ఘటనలో నిజానిజాలను వెలుగులోకి తీసుకొచ్చేందుకు పోలీస్ అధికారులు లోతుగా విచారణ సాగిస్తున్నారు. వ్యాపారి వద్ద నుంచి అధిక వడ్డీలు తీసుకునేందుకే జిల్లాలోని పలువురు పోలీస్ అధికారులు, నగరంలోని పలువురు ప్రముఖులు రూ.కోట్లను అప్పుగా ఇచ్చారనే అంశం పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చిందని సమాచారం. తెలుగుగంగ కాలనీకి చెందిన ఓ మహిళా వడ్డీ వ్యాపారికి పోలీస్ శాఖలో విస్తృత స్థాయిలో పరిచయాలున్నాయి. పలువురు పోలీస్ అధికారులు, నగర ప్రముఖులు ఆమె వ్యాపారానికి అవసరమైన మొత్తాన్ని పెద్ద మొత్తంలో ముట్టజెప్పారు. తాను తీసుకున్న మొత్తానికి 40 శాతాన్ని అదనంగా ఇస్తానని వ్యాపారి నమ్మబలకడమే దీనికి కారణమని తెలిసింది. కొంత కాలం పాటు ఒప్పందం మేరకు అధిక వడ్డీలను వసూలు చేసిన వ్యాపారి వారికి చెల్లించారు. కొంతకాలంగా నగదు చెల్లించడంలో జాప్యం చేస్తూ వారి నుంచి తప్పించుకొని తిరగసాగారు. దీంతో అప్పులిచ్చిన వారు ఆమె కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మహిళా వ్యాపారిని మార్టూరు సమీపంలో జాతీయ రహదారి వద్ద పట్టుకొని నెల్లూరు తీసుకొచ్చారు. పంచాయితీకి సిద్ధమవుతుండగా, సదరు మహిళ వారి నుంచి తప్పించుకొని మహిళా ఎస్సై నుంచి రక్షణ కల్పించాలంటూ ఎస్పీని ఆశ్రయించారు. ఎస్పీ ఆదేశాల మేరకు దర్గామిట్ట పోలీసులు విచారణ జరిపారు. అధిక వడ్డీలకు ఆశపడే పెద్ద మొత్తంలో నగదును ముట్టజెప్పారని విచారణలో సదరు వ్యాపారి పేర్కొన్నారని తెలిసింది. ఏయే అధికారి ఎంతెంత ఇచ్చారు.. ఆ మొత్తం ఎక్కడి నుంచి ఎలా వచ్చిందనే కోణంలో అధికారులు విచారణ జరుపుతున్నారు. కాగా వడ్డీ వ్యాపారిపై ఫిర్యాదు చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడం గమనార్హం.

పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 119
లేయర్ (లైవ్)	: 88
బ్రాయిలర్ చికెన్	: 210
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 232
లేయర్ చికెన్	: 150



నిమ్మధరలు (కిలో)

పెద్దవి	: రూ.38
సన్నవి	: రూ.20
పండ్లు	: రూ.7



సండే క్లాసిఫైడ్స్ సాక్షి

BIRTHDAY GREETINGS



EDUCATION

■ VEDA Educational Consultancy For All UG / PG / Ph.D Admissions in Universities / College, Edn Certificatas, Transeripts Career Guidance / Counselling, Job Opportunities, Etc. Ph : 93475 62708 [V-794570]

■ 10th పాస్/ ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశము గల నర్సింగ్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కోర్సులందు అడ్మిషన్లు జరుగుచున్నవి. హాస్టల్ వసతి కలదు. ✆ 9347762224. [T-1483]

DIRECT FINAL YEAR

■ **Last Chance:** 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629 [T-4446]

HOME TUTION

■ I to X ఇంటర్, EAMCET, JEE Mains IIT & NEET లకు మీ ఇంటి వద్దే/ మా వద్ద సీనియర్లచే 100% ర్యాంకు గ్యారంటీ శిక్షణ. శ్రీ చరణ్ IT & NEET అకాడమీ. సంప్ర॥ 9963518004 [NA-22361]

■ Excellent home Tutions available for 3rd class to 10th classes (CBSE/STATE) and INTER MPC by most experienced faculty. Contact : 86662 84230 [N-1189341]

REAL ESTATE

■ నెల్లూరు టౌన్‌కి అతి దగ్గరగా నుడా అప్రూవల్ కలిగిన ఓపెన్ ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్, విల్లాస్ అతి తక్కువ ధరకే స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంకు లోను సౌకర్యం కలదు. 76619 63007, 94400 46140. [NA-22376]

■ VRR వారు వెంచర్ నెల్లూరు హరనాథపురం నేషనల్ హైవే దగ్గరలో అంకణం కేవలం 125000 వెంటనే ఇల్లు నిర్మించేందుకు అభివృద్ధితో ప్లాట్స్ కలవు. 5 గ్రా॥ గోల్డ్ ఉచితం. 89198 65981. [NA-10880]

■ నెల్లూరు సిటీ గాంధీ రోశయ్యనగర్‌లో నెం:381, 382లో 12 అం॥ స్థలం, పద్మావతి కాలనీలో నెం. 3375, 3341, 3342, 3404, 3363, 3364 ప్లాట్లు, బంగ్లాతోటలో 4 కోట్లు అమ్మకం. 99125 12475. [NA-6990]

■ బాలాజీ రియల్ ఎస్టేట్‌ను ఎదురుగా ఉన్న సిమ్లా కూల్‌డ్రింక్స్ ప్రక్కన మార్చబడినది. ఇల్లు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్స్ కొనదలచిన, అమ్మదలచిన సంప్ర: CPM ఆఫీస్, బాలాజీనగర్. 94410 37366. [NA-11496]

■ నెల్లూరుహరనాథపురం,నాగసాయి మందిరం దగ్గర 36 అంకణముల తూర్పు ఫేసింగ్ ప్లాటు అమ్మకమునకు కలదు. అంకణం రేటు: 2,50,000/-. 7569223116, 98495 58484. [NA-187]

■ నెల్లూరు,నవాబుపేట,రామచంద్రాపురంలో 16.17 అం'చ'గస్థలంలో 4అంతస్తుల భవనము గోడౌన్‌కి, హాస్పిటల్‌కి, స్కూల్స్‌కి, రెసిడెన్షియల్‌కి అనువైనది అమ్మకానికి కలదు. Ph : 9989686189 [HA-417]

■ 15 లక్షలు నుండి ఖాళీ స్థలములు, 50 లక్షల నుండి ఇళ్ళు, 25 లక్షల నుండి అపార్ట్‌మెంట్‌లు కలవు. మీ స్థలములు, ఇళ్ళు అమ్మదలచిన 15 రోజులలో అమ్మి ఇవ్వగలము. కొనదలచిన సంప్రదించండి : 94943 64444. [NA-22382]

BUILDING CONSTRUCTON

■ అంకణం 1,30,000/-లకే క్వాలిటీ మెటీరియల్స్‌తో, ఫాల్ సీలింగ్‌తో పాటు కట్టించి ఇవ్వబడును. Safe Hands Constructions NLR. Cell: 70758 43557, 96502 33557. [NA-5197]

FLAT FOR SALE

■ RTC దగ్గర, అరవిందనగర్, లోట్రింగ్ నెస్ట్ అపార్ట్‌మెంట్ 1650 చ॥అ॥ల 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. వివరాలకు సంప్రదించండి : 82979 79596, 90250 85283. [NA-11485]

■ నెల్లూరు పొదలకూరు మెయిన్ రోడ్ ప్రక్కనే పోలీస్ కాలనీలో 2బెడ్‌రూమ్ ఫ్లాట్ (తూర్పు ఫేస్) అమ్మబడును. లోను వస్తుంది. సెల్: 95059 70862, 92999 96633. [NA-2520]

■ నెల్లూరు వెంకటరెడ్డి నగర్ కామాక్షమ్మ గుడి దగ్గర Lucky Enclave లో 1600 Sft - 3BHK, 1500 sft - 2 BHK అపార్ట్‌మెంట్లు అమ్మబడును. వివరాలకు సంప్ర : 98664 99009. [NA-22356]

■ నెల్లూరు, కొండాయపాళెం ఏరియా వనంతోపు entrance గంగోత్రినగర్ వద్ద నూతనంగా నిర్మించిన DRK Fortune APT నందు 2 BHK ఫ్లాట్స్ No: 402, 403 అమ్మకమునకు కలవు. Ready to Occupy. 90300 44271, 98660 17066. [NA-11489]

■ అంకణం 10 లక్షలు వుండే బారకాసు సెంటర్‌లో తూర్పు ఫేసింగ్ అపార్ట్‌మెంట్ ఫస్ట్ ఫ్లోర్ 1360 + 100 sft కారు పార్కింగ్ &ఫుల్ వుడ్‌వర్క్, లిఫ్ట్, జనరేటర్ వసతులతో రేటు 92 లక్షలు. సంప్ర: 98660 70797. [NA-179]

FLAT FOR SALE

చిల్డ్రన్స్ పార్క్ రోడ్, రామ్‌జీ నగర్, ఏడవ వీధిలో G3 లో 1243 sft గల 2BHK Flat అమ్మకమునకు కలదు. ఉత్తర దక్షిణములో ఖాళీ స్థలము కలదు. దీని పరిసరాలలో బ్యాంకులు షాపింగ్ మాల్స్ హాస్పిటల్స్ కలవు.

Cont: 93816 51627

■ నెల్లూరు RTO ఆఫీస్ రోడ్డులోని Hinduja Residency నందు ఆధునిక హంగులతో అనుకూలమైన ధరలలో East/West Facing 1050/1070 Sft అడుగుల నిర్మాణం కలిగి తక్షణమే గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. 6301430789,9986008989. [NA-22257]

■ నెల్లూరు,బి.వి.నగర్,సంఘమిత్ర విద్యాలయాలకు ఎదురుగా ఆధునిక వసతులతో NUDA నిబంధనలను అనుసరించి AP Rera నందు నమోదు చేసుకొని నిర్మాణము గావించబడుతున్న Sangamithra Homes అపార్ట్‌మెంట్ నందు 2 BHK ఫ్లాట్స్ అమ్మబడును. 99593 90066, 92472 56585, 94933 09777. [NA-11490]

FOR SALE

■ తిరుపతి జిల్లా ఓజిలి మండలం, ఆర్మేనుపాడు గ్రామంలో 133 ఎకరముల పండ్లతోట అమ్మకమునకు కలదు. సంప్ర: సెల్: 94401 83778. [C-785923]

HOUSE FOR SALE

■ గాంధీనగర్, వేదాయపాలెంలో 7 పోర్షన్స్ ఇండిపెండెంట్ హౌస్ అమ్మకానికి కలదు. అద్దె ఆదాయం 30 వేలు. సంప్రదించండి : 9440704329. [H-1069596]

LAND FOR SALE

■ 120 Acres Converted Land for sale @ Rachapalam Village, Near Naidupet Nellore District 2km from NH-16 Chenni High way for Industrial or other Multi Purpose Use. Ph : 98481 10543, 88855 66086 [V-2043]

PLOT FOR SALE

■ నెల్లూరుకు 7 కి.మీ దూరంలో నరుకూరు సెంటర్ SBI బ్యాంక్ దగ్గరలో అంకణం 55 వేలకే ప్లాట్‌లు అమ్మబడును. వివరాలకు సంప్ర: 62814 11178, 91214 52347. [NA-10882]

■ నెల్లూరు, నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ దగ్గరలో అం॥ 1 లక్ష 25వేలకే తారురోడ్లు, ఎలక్ట్రిసిటీ, కాంపౌండ్‌వాల్, ఎంట్రన్స్ గేటుతో ప్లాట్లు కలవు. సెల్: 90000 75785. [NA-10375]

■ నెల్లూరుకుఅతిసమీపంలోఇప్పుడుఇల్లు కట్టుకునే విధంగాఅన్నివసతులుగల టీపీగూడూరు మెయిన్ రోడ్‌కు అధునాతన హంగులతో ఏర్పడిన 40.60 రోడ్స్ నుడా అప్రూవ్డ్ లేఅవుట్. 99638 66099. [NA-22294]

■ టీపీ గూడూరు సాగరమాల రోడ్డుకి అతి చేరువలో అతి తక్కువ ధరలో నుడా అప్రూవ్డ్ లేఔట్‌లో ప్లాట్లు కలవు. ప్లాట్లు కొన్న వారికి 5 గ్రా. బంగారం ఉచితం. సెల్: 99638 33033 [NA-22295]

■ ఆఫర్: అంకణం 59 వేలకే ముత్తుకూరు టౌన్‌లో ఆసియాలోనే నెం.1 పోర్టు, ఈరోజు Plot బుక్ చేసుకున్న వారికి 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: 77020 23359. [NA-10883]

■ నెల్లూరు నరుకూరు సెంటర్ నారాయణరెడ్డిపేట రోడ్‌లో గ్రీన్ సిటీ లేఔట్ నందు దక్షిణం, పడమరకార్నర్ 27.7అంకణములు - అంకణం 45 వేలకే అమ్మబడును. సెల్ : 99486 66031. [NA-5788]

■ నెల్లూరు సింహపురి హాస్పిటల్ ప్రక్కన 155 అంకణముల తూర్పు, పడమర రోడ్డు గల 4 ప్లాట్లు 2 ప్లాట్లుగా లేక పూర్తిగా కానీ అమ్మబడును. సెల్: 99083 11099. [NA-5740]

■ నేషనల్ హైవేలో మాగుంట ఎన్‌క్లేవ్ గేటెడ్ కమ్యూనిటీ (పాత బాలాజీ స్టీల్స్)లో 100 అం॥ల స్థలం అమ్మబడును. 50 అం॥లు గా కూడా ఇవ్వబడును. 91777 51401, 98662 43200. [NA-172]

■ సువర్ణావకాశం1గజం రూ.666/- మాత్రమే. నెల్లూరుకు దగ్గరలో అన్ని వసతులతో కూడిన ఫామ్ ల్యాండ్ ప్లాట్స్ క్లియర్ టైటిల్‌తో స్పాట్ రిజిస్ట్రేషన్. సెల్: 80197 11115. [NA-5762]

■ నెల్లూరు టౌన్, అయ్యప్పగుడి, బాలపీరయ్య కళ్యాణమండపంవెనుక ఉన్న అయ్యలరెడ్డి DTCP లేఔట్‌లో 33 1/4 దక్షిణం ఫేస్ ప్లాట్ అమ్మబడును.అం॥70వేలు. నో బ్రోకర్స్. 91824 46774. [NA-10371]

■ ముత్తుకూరు. ఈ నెల 23న కొత్త అప్రూవ్డ్ వెంచర్ (బ్రోచర్ లాంచింగ్) 23వ తేదీన ప్లాట్ బుక్ చేసిన కస్టమర్లకు 5 గ్రాముల గోల్డ్ కాయిన్ ఇవ్వబడును. సంప్రదించండి : 99661 19221. [NA-11491]

■ నెల్లూరు, పొదలకూరు రోడ్డు, కావేరినగర్, అంజనీ గార్డెన్ నందు తూర్పు ఫేసింగ్ ప్లాట్లు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. సెల్ : 94408 25851, 99593 38039. [NA-10360]

■ హరనాథపురంలోరత్నం, నారాయణకాలేజీ లకు దగ్గరలో శ్రీ బాలాజీ అవెన్యూ నందు సిమెంటు రోడ్లు, డ్రైనేజీ, ఎలక్ట్రిసిటీ సౌకర్యంతో ఇండ్ల మధ్య ప్లాట్లు కలవు. 91777 08555, 99497 01555. [NA-22323]

■ ఆసియాలోనే నెం.1 పోర్టు ముత్తుకూరు టౌన్‌లో అంకణం 59వేలు, కాకుపల్లి మెయిన్‌రోడ్ 75వేల నుండి, గూడూరులో అం॥ 32వేల నుండి ప్లాట్లు. బ్యాంకు లోన్ కలదు. సెల్ : 77020 23359. [NA-10373]

■ పోర్ట్ సిటీగా డెవలప్ అవుతున్న మన రామాయపట్నంకి అతిదగ్గరలో ఉడా అప్రూవల్ గల మన వెంచర్ నందు ప్లాట్స్ కలవు - స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం తో ✆ 95425 52299 [O-787295]

LAND FOR SALE

కొడవలూరు మండలం
నార్త్‌రాజుపాళెంలో బ్రహ్మయ్య ఇంజనీరింగ్ కాలేజి ప్రక్కన
సర్వే నెం.2 లో 1 ఎకరం పొలం,
సర్వే నెం.285లో 0.71 సెంట్లు పొలం,
సర్వే నెం.286లో 0.85 సెంట్లు పొలం
అమ్మబడును.
సంప్రదించండి
90005 15641

■ నెల్లూరు మినీ బైపాస్ రోడ్ బెజవాడ గోపాల్‌రెడ్డి సర్కిల్, కాంచిపురం వరమహాలక్ష్మి శిల్క్స్ వెనుక 38 స్థలం అమ్మబడును.9676472472. [C-785924]

■ నెల్లూరు ముత్తుకూరురోడ్ అం॥ 49 వేల నుండి 2.5 లక్షలు, మైపాడురోడ్ 73 వేల నుండి 2.8 లక్షలు, అల్లీపురంరోడ్ 59 వేల నుండి 1.55 లక్షలు, జొన్నవాడరోడ్ 47 వేల నుండి 1.9 లక్షల వరకు ప్లాట్లు కలవు. సంప్ర : 70363 91000. [NA-10862]

■ ముత్తుకూరుటౌన్ కృష్ణపట్నం దగ్గర ఫిషరీస్ కాలేజి ప్రక్కన బృందావన్ గార్డెన్‌లో అన్ని డెవలప్‌మెంట్స్‌తో 40 అడుగుల సిమెంట్ రోడ్ గల ఏకైక వెంచర్. అతి తక్కువ ప్లాట్లు కలవు. ఈ అవకాశం ఈ నెలలో 2 ప్లాట్లు కొన్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. 7207788882, 6300535661. [NA-10878]

■ (48అం+48అం) ఇరుకళల పరమేశ్వరిదేవి దేవాలయానికి అతి చేరువలో శ్రీవారి విల్లాస్ గేటెడ్‌కమ్యూనిటీ ప్రక్కన డిటిసిపి అప్రూవల్ కలిగినటువంటి 96అంకణములు (48 అం॥ + 48 అం॥ గల రెండు ప్లాట్లు కలిపి లేదా విడివిడిగా) తూర్పు – ఈశాన్యం ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్ర: 99499 99433, 94402 77139. [NA-22315]

SHOP FOR SALE

■ Commercial Shop for sale at Main Road 212 Sqft. (Murali krishna Lane Towards VRC Centre, Nellore).Further Details Contact : 98490 92360. [NA-5764]

LEASE / RENT

■ For Lease Premises For all types of Banks (Govt, Private, Small Banks), Finance Corporations, Agencies / Companies, Business Available in Nellore First Floor 2000 Sqft with all Facilites, Ready for Occupation, Heart of City. Ph: 83309 44112. [NA-10852]

■ బ్యాంక్ & షోరూమ్స్‌కు కమర్షియల్ ల్యాండ్ లీజ్ / బాడుగకు ఇవ్వబడును. సైజ్ : 60 x 50 వాటర్ ట్యాంక్ సెంటర్, కెనరాబ్యాంక్ వెనుక, అల్లూరు, నెల్లూరు. సెల్: 93464 46207. [NA-10884]

TO-LET

■ Double Bedroom House with Car Parking, Lake view Colony 3rd Street, Podalakur Road Centre, Nellore. Further Details Contact : 94404 02578. [NA-5200]

■ నెల్లూరు, అపోలో ఆసుపత్రి వెనుక వెంటనే చేరుటకు ఫుల్ ఫర్నిష్డ్ ఇండివిడ్యువల్ హౌస్ బాడుగకు కలదు. బ్యాచ్‌లర్స్ / ప్రొఫెషనల్స్‌కు ప్రాధాన్యత. సెల్: 70138 00806. [NA-11497]

■ స్టోన్‌హౌస్‌పేట మీసేవ ఎదురుగా 50 అం॥ల స్థలంలో 30 అం॥ల కట్టుబడి కలిగిన గోడౌన్ 30hp కరెంట్ సౌకర్యంతో అద్దెకు ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి : 92967 01915. [NA-22386]

■ లేక్‌వ్యూ కాలనీ, పొదలకూరు రోడ్డు నందు 3BHK కార్ పార్కింగ్, అత్యాధునిక వసతులు, గార్డెన్ గల ఇళ్ళు గ్రౌండ్‌ఫ్లోర్, 1st ఫ్లోరు నందు కలవు. వివరాలకు సంప్ర: 91820 44651. [N-785274]

■ నెల్లూరు భక్తవత్సల నగర్‌లోని GVRR కాలేజ్ దగ్గర 4000 చ॥అ॥ల షెడ్డు మరియు RTO ఆఫీసు దగ్గర 1500 చ॥అ॥ ల షెడ్డు బాడుగకు కలదు. సెల్: 91601 00001. [N-785346]

■ తూర్పు ఫేస్, 2 బెడ్‌రూమ్స్, 1 స్టడీరూమ్, ఇండిపెండెంట్ గ్రౌండ్‌ఫ్లోర్, కారు పార్కింగ్ ఇల్లు.Rent:14000/-. మెడికల్ కాలేజి ఎదురుగా, దర్గామిట్ట, నెల్లూరు. 96181 15733. [NA-22383]

■ నెల్లూరు సండే మార్కెట్ ACN ఆఫీసు ఎదుట GRLN అపార్ట్‌మెంట్‌లో అన్నివసతులు కల 1200sft 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ బాడుగకు కలదు. వివరాలకు సంప్రదించండి: 92464 39643. [NA-2526]

■ నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్ ఎదురుగా హోటల్స్, సూపర్‌మార్కెట్, బొటిక్స్, షోరూమ్‌లకు అనుకూలంగా గ్రౌండ్ ఫ్లోర్ + ఫస్ట్ ఫ్లోర్ గల బిల్డింగ్ బాడుగకు కలదు. 97039 01444. [NA-186]

■ పరమేశ్వరి నగర్ వాకర్స్ రోడ్డు నెల్లూరు పాత మున్సిపల్ ఆఫీసు దగ్గర డబుల్ బెడ్‌రూమ్ హాల్ కిచెన్ వరండా కార్ పార్కింగ్‌తో బాడుగకు ఇవ్వబడును. సెల్: 98851 99663. [NA-6981]

■ డా॥N.శ్రీనివాసులు రెడ్డి, ఇందిర మనార్ అపార్ట్‌మెంట్, 3BHK, 3వ ఫ్లోర్, 2400 Sqft, ఇండేన్ గ్యాస్ లైన్, Opp: కస్తూరి దేవి విద్యాలయం, నెల్లూరు. SALE/RENT సంప్ర: 93910 24035 [L-795118]

SERVICES

■ బుజ్జీస్ బ్యూటీపార్లర్ Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత. సంప్రదించండి.: 2347011. [NA-5191]

LAND FOR SALE

కొడవలూరు మండలం
నార్త్‌రాజుపాళెంలో బ్రహ్మయ్య ఇంజనీరింగ్ కాలేజి ప్రక్కన
సర్వే నెం.2 లో 0.83 సెంట్లు పొలం,
సర్వే నెం.281లో 1 ఎకరం పొలం,
సర్వే నెం.27లో 0.17 సెంట్లు పొలం
అమ్మబడును.
సంప్రదించండి
90005 15641

■ పెళ్లి సంబంధాలు, బిజినెస్ గైడెన్స్, డిజిటల్ మార్కెటింగ్, పేపర్/ఆన్లైన్ యాడ్స్, వెబ్‌సైట్, గ్రాఫిక్, లోగో డిజైన్, సోషల్ మీడియా ప్రమోషన్, మల్టీ సర్వీసెస్ మార్ట్ WhatsApp 9014842542 [HA-11267]

ASTROLOGY

■ జ్యోతిష్యాలయం: విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్ళి, భార్యభర్తల కోర్టుసమస్యలు మరియు వ్యాపారం, కళారంగం, రాజకీయం, గ్రహ, గృహ సమస్యలను మీ ముఖంచూసిచెప్పబడును.శాంతిపూజలుచేయించబడును.ఓంశక్తి జ్యోతిషాలయం, శ్రీ రాజరాజేశ్వరి గుడి ఎదురుగా, నెల్లూరు. సెల్: 70974 44947. [NA-1609]

AYURVEDAM

■ అమ్మ ఆయుర్వేదం: పుత్రసంతానానికి కట్టు, పక్షవాతం, ఫిట్స్, నరాల బలహీనత, గ్యాస్ట్రిక్, షుగర్, సెక్స్, నడుము, మోకాలు సమస్యలకు 15 రోజులలో పసరు మందుతో తగ్గించగలరు. 89198 65981. [NA-10879]

BUSINESS OFFER

■ S.Foundationకంపెనీకిప్రాతినిధ్యంవహించడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో కనీస అర్హతను కల్గి మంచి నైపుణ్యం కలిగిన ఏజెంట్స్ కావలెను. జీతం+Incentives ఇవ్వబడును.9045058168. [T-1191473]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్ : 9310515624, 8800496710 [DA-38443]

HEALTH CARE

■ ఆటిజం, మెంటల్లీ చాలెంజ్డ్ పిల్లలకు స్పీచ్ థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, బిహేవియర్ మోడిఫికేషన్, స్పెషల్‌ఎడ్యుకేషన్‌నందు శిక్షణ. శ్రీ ప్రియా గౌతమ్ ప్రత్యేక పాఠశాల, నెల్లూరు. సెల్: 98492 52526. [NA-3892]

TAILORING

■ Factory outlet Sale: మా వద్ద హోమ్ థియేటర్స్ LED TVలు, LED Stabilizers, Tower Speakers అతి తక్కువ రేటుకే అమ్మబడును. అడ్రస్సు: గౌతమి ఎలక్ట్రానిక్స్, అయ్యప్పగుడి దగ్గర, ఆటోనగర్, BSNL Exchange Office ఎదురుగా, నెల్లూరు. సెల్: 70368 79966, 91009 95329. [NA-22363]

TOURS AND TRAVELS

■ మోపిదేవి,వాడపల్లి,గాథరాజ, బిక్కవోలు, మురమళ్ళ, పంచారామాలు. తే9.8.23ది,4రో॥. టికెట్ 5500.(కేరళయాత్ర).తే13.10.23ది.6రో॥. టికెట్ 9500/-. కె.వాసు, నెల్లూరు. 94913 40504. [NA-22349]

WANTED

■ Software Jobs For 2020 Passed out any Graduates in Bengaluru. Please Contact : 94947 99003, 81799 44779. [NA-5765]

■ Wanted PET Teachers. Contact: Priyanka EM School, Fathekhanpet, Nellore. Contact : 94402 66743. [NA-2524]

■ Wanted Sales Boys and Sales Girls to work in Sri Krishna Agencies.Trunk Road, Nellore. Contact : 98487 93562. [NA-5784]

■ We are Hiring in REVOLT HUB Nellore. Requirement : (1) Accountant (M/F), (2) Sales Executives (M/F), (3) CRM (Female). Cell : 79977 11033. [NA-177]

■ **Wanted Male Marketing Vice Principal, Class incharges. Salary: 12,000/- to 20,000/- Qualification: Any Degree. Age: 25 to 45, Candidates are having marketing experience will be preferable for Vice Principal Post. Job Location: Nellore, Master Minds Junior College. Contact: 9248733309** [G-4481]

■ **Required Experienced Collection Field Executives. Nellore, Kavali, Gudur, Naidupet, Fixed Salary + Incentives ✆ 90525 10770** [B-274]

■ నెల్లూరులో ప్రముఖ పాలిటెక్నిక్ కాలేజ్‌లో ECE, MEC మరియు Chemistry Subjects నందు Teaching Faculty కావలెను. సెల్: 99123 42089, 85006 63444. [NA-22366]

■ వంటవారు కావలెను. ఇద్దరు భార్యాభర్తలకు వెజిటేరియన్ వంట మనిషి కావలెను. ఉదయం 8.00 to 10.00 వరకు. వివరాలకు సంప్ర : 73308 28555, 63028 70664. [NA-11493]

■ నెల్లూరులో విద్యాసంస్థ నందు గల హాస్టల్స్‌కు లేడి వార్డెన్‌లు, లేడీ అటెండర్లు కావలెను. స్కూల్‌కు ప్రైమరీ టీచర్లు కావలెను. జీతం: 10k - 12k . 73308 28555, 99082 73008. [NA-11494]

■ ప్రముఖ కన్స్ట్రక్షన్ కంపెనీ నందు Autocad డ్రాయింగ్స్ చేయుటకు మరియు Civil Sr. Site Engineer, Engineer & Site Superviosr కావలెను. 79954 22202, 79954 22204. [NA-22388]



■ ప్రముఖ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. 88854 86421. [M-1221465]

■ తెలుగు, ఇంగ్లీషు Fast గా టైపు చేయగల DTP కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. వివరాలకు సంప్రదించండి : 94924 65627. [NA-5183]

■ విజయ్ ఎంటర్‌ప్రైజెస్ కావలి నందు ITC ప్రొడక్ట్స్ అమ్ముటకు సేల్స్‌మెన్ మరియు Hawkers కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 92909 59735, 92464 38100. [N-1189550]

■ Parle Products & Center Fresh డిస్ట్రిబ్యూటర్ వద్ద పని చేయుటకు సేల్స్‌మెన్స్, డ్రైవర్స్ మరియు హెల్పర్స్ కావలెను. సెల్: 99121 68186, 98487 86576. [N-1189583]

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ. జీతం : 12,000/-. 45 సం॥ లోపు వయసు ఉండాలి. వివరాలకు సంప్రదించండి. 72880 04466, 72880 04477, 72880 08855. [NA-11486]

■ రిసెప్షనిస్ట్ / ఫిజియోథెరపిస్ట్ (లేడీస్), PRO (జంట్) మా హాస్పిటల్‌లో పని చేయుటకు కావలెను. కస్తూరిబా హాస్పిటల్, సండే మార్కెట్ దగ్గర, పొగతోట, నెల్లూరు. 94919 22489. [NA-22355]

■ నెల్లూరు, మాగుంట లేఔట్‌లోని క్లాసిక్ మార్కెటింగ్ టైల్స్&శానిటరీవేర్ గోడౌన్‌లో పని చేయుటకు 10th/ఇంటర్ అర్హత కలిగిన డెలివరీ బాయ్స్ కావలెను. 63012 81399, 94912 71139. [NA-22387]

■ మా కంప్యూటర్ షాపులో పని చేయుటకు హెల్పర్స్ కావలెను. Qlf: 10th Male / Female. Age 18 to 25. Auto Nagar, Nellore. Contact : 73823 13131. [NA-22389]

■ ప్రముఖ ఎలక్ట్రానిక్స్ షోరూంలో పని చేయుటకు సేల్స్ బాయ్స్ కావలెను. వెంటనే సంప్రదించండి. Digital World. వినాయక థియేటర్ దగ్గర, ట్రంకు రోడ్డు, నెల్లూరు. 99083 11099. [NA-5787]

■ Act Fiber Cable work (Field) లో పని చేయుటకు Helpers కావలెను. 12000 to 16000. Qualificatin : 10th, ITI & Diploma. Further Details Contact : 99633 86499. [NA-5789]

■ KTM బైక్ షోరూం నందు పని చేయుటకు సర్వీస్ అడ్వైజర్స్ కం కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. బయోడేటాతో సంప్ర: HDFC బ్యాంక్ ఎదురుగా, వేదాయపాళెం, నెల్లూరు. [NA-1611]

■ న్యూ శాంతి స్వీట్స్ & బేకరీ, చిల్డ్రన్స్ పార్క్ రోడ్, నెల్లూరు వారికి అనుభవం గల సేల్స్‌మెన్స్ కావలెను. (Timings : 8 AM to 4PM, 2PM to 10PM). Cell: 99895 33077. [NA-5781]

■ రేమండ్ షాప్, నర్తకి సెంటర్, ఎన్‌టిఆర్ బొమ్మ దగ్గర, నెల్లూరు నందు పని చేయుటకు సేల్స్‌మెన్, హెల్పర్స్ కావలెను. 30 సం॥ లోపు వారు సంప్రదించండి. సెల్: 93901 62762. [NA-183]

■ గుంటూరు పెట్రోల్ బంక్‌లో పని చేయుటకు పంప్ బాయ్స్ కావలెను. (జీతం: 12వేలు - డే బై డే డ్యూటీ) రూం, భోజనం ఫ్రీ. Contact : MEGA Group. Cell : 70326 10569. [NA-5785]

■ VRRరియల్ఎస్టేట్ఆఫీసు నందు పని చేయుటకు GM, AGM, HR, CRO, PRO, బ్రాంచ్ మేనేజర్, సేల్స్ మేనేజర్, టీం లీడర్స్, టెలికాలర్, రిసెప్షన్ కావలెను. జీతం+కమీషన్ కలదు.89198 65981. [NA-10881]

■ మాగుంట లేఅవుట్‌లోని Rachavas హోటల్ నందు పని చేయుటకు క్యాషియర్స్ వెంటనే కావలెను. Working Time : 3 PM to Closing. Contact : 92933 38833, 97009 83455. [NA-22373]

■ శ్రీ వినాయక లాడ్జి A/c పప్పుల వీధి స్టోన్ హౌస్‌పేట, నెల్లూరు-2లో పని చేయుటకు నైట్ డ్యూటీ, రూమ్‌బాయ్ కావలెను. జీతం: 9000. వయస్సు: 45 సం॥లోపు. 98482 03554. [NA-22327]

■ నెల్లూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన అసోసియేట్స్ కావలెను. ఆకర్షణీయ జీతం (or) ఇన్సెంటివ్ కలదు. 90003 90823, 98490 02009. [NA-22375]

■ ఫెయిత్ డా॥ రమణి BPT, MIAP, 10th చదివిన అమ్మాయిలు ఫిజియో అసిస్టెంట్లుగా, ఆయా, డ్రైవర్ కావలెను. మధురా స్వీట్స్ ఎదురు వీధి, బృందావనం, 2వ వీధి, నెల్లూరు. 92464 65433. [NA-22364]

■ నెల్లూరు, హరనాథపురం మెయిన్ రోడ్‌లో AMR పెట్రోల్ బంక్ నందు డే & నైట్ షిఫ్ట్‌లో పనిచేయుటకుయువతీ/యువకులు కావలెను. సంప్ర: 89852 64143, 94947 97343. [NA-5776]

■ సేల్స్,రిసెప్షనిస్ట్,కంప్యూటర్ఆపరేటర్, అకౌంట్స్, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్, డెలివరీబాయ్స్, హెల్పర్స్, నర్స్,టీచర్,టెలికాలర్,ఇంటివంటమాస్టర్, సెక్యూరిటీ గార్డ్స్. టౌన్‌హాలు ఆపోజిట్: 90006 01173. [NA-10377]

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పనిచేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు & కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725 / 9666114383 [G-781708]

■ TTD నందు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయుటకు హౌస్ కీపింగ్ Staff కావలెను. జీ: 10,000+ PF+ESI+Bus Pass, M/F, A:45 లోపు. 8297797197, 7997945161. [T-4450]

■ ప్రముఖ గ్లోబల్ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221346]

■ న్యూ బ్రాంచ్ ఆఫీస్‌లో టీం లీడర్స్, రిటైర్డ్, గృహిణులు, స్టూడెంట్స్, నిరుద్యోగులు, అర్జంటు జాయిన్ P/T-18,500, F/T-23,500 Work with Team. Contact 8639329402 [G-1143816]

■ నెల్లూరు టౌన్‌లో పనిచేయుటకు ఆడ వంట మనిషి 'ఒకరు మరియు ఇంటిపని (అంట్లు తోమడం వగైరా) చేయుటకు "ఆడ పనిమనిషి" ఒకరు, విడివిడిగా కావలెను. Ph: 7075332799 / 7661000200. [HA-425]

■ కన్సల్టెన్సీ కాదు. VIPఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికిM/Fఆయా,నర్సులు,వంట చేయువారు ,RMP& డాక్టర్స్ కావలెను. జీ:12000–35000/-, ఫ్రీ రూమ్+ భోజనం. Hyd. ఫోన్ : 7995365999 [HA-422]

■ రెయిన్‌బో కంపెనీలో బుక్స్ మార్కెటింగ్ చేయుటకు 10th, Inter, P/F. కమీషన్, టూవీలర్ కంపల్సరీ, ఫోన్ : 93989 81980. [H-189455]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను.ఫ్రీ వసతి+ భోజనం. జీతం: 18K ఏజెంట్ కమీషన్. 3K. Ph: 9848571888 [HA-424]

■ కావలి నలంద హైస్కూలు నందు పని చేయుటకు ప్రైమరీకి మ్యాథ్స్, ఇంగ్లీషు టీచర్లు, కంప్యూటర్ఆపరేటర్లు, అకౌంటెంట్లు కావలెను. మంచి జీతం. వివరాలకు సంప్ర: 87900 27909, 94939 14693, 90639 65224. [N-1231852]

■ సింహపురి వైద్య సేవాసమితి గిరిజన సంగాలలో నడుపుతున్న ఫ్రీ ట్యూషన్ కేంద్రాలకు నెల్లూరు, కోవూరు, వెంకటాచలం మండలాలకు (స్త్రీ/పు) మండల సూపర్‌వైజర్లు (పార్ట్ టైం/ఫుల్ టైం) కావలెను. 79810 11382. [NA-5198]

■ సూళ్ళూరుపేట దగ్గర ప్రముఖ కాఫీ పరిశ్రమలో ప్యాకింగ్ పనిచేయుటకు ఆడవారు, మగవారు, వంట మాస్టర్లు, డ్రైవర్లు, ఆఫీస్ బాయ్స్, క్యాంటీన్ హెల్పర్స్ కావలెను. ✆ 9298011777, 8096262777 [B-1165463]

■ ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని నెల్లూరు, ఆత్మకూరు, కావలిల నుండి నూతనంగా ప్రారంభించబడిన NGN Health Care India Pvt Ltd తరపున ఫార్మా కంపెనీలో వర్క్ చేయుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు కావలెను. జీతం, TA & DAలు ఇవ్వబడును. 90103 45117, 90103 45118. [N-1189693]

■ ప్రముఖ చారిటబుల్ ట్రస్ట్‌కు కమీషన్ పద్ధతిన డోర్ టు డోర్ పని చేయుటకు స్త్రీ / పురుష వాలంటీర్స్ కావలెను. నెలకు 24,000/- సంపాదించవచ్చు. మరియు ఎక్కువ పని చేస్తే మరింత ఎక్కువ సంపాదించవచ్చు. ఫ్రీ ట్రైనింగ్ ఇవ్వబడును. సెల్: 78010 34111. [NA-22340]

■ UPVC Windows ఇండస్ట్రీస్ నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్(యువతీ యువ కులు) కావలెను. జీతం: 15000 to 20000 + TA మరియు Tally నందు అనుభవం గల Accountant & Receptionist కావలెను. సంప్ర: CSR UPVC Windows Industries, Kakupalli. Con: 91219 73197. [N-1189574]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.